# దేశంపై ప్రేమాభిమానం చాటేలా..

- స్వాతంత్ర సాధనలో అమరుల త్యాగం అనిర్వచనీయం
- భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కె.వి రంగా కిరణ్
- బిజెపి ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండాతో భారీ ప్రదర్శన
- అంబేద్కర్ సెంటర్ వద్ద సామూహిక జాతీయ గీతాలాపన

## హర్ ఘర్ తిరంగా అభియాన్



కొత్తగూడెం, ఆగష్టు13(కెరటం ప్రతినిధి)

దేశంపై ప్రేమాభిమానం చాటేలా.. హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కె.వి రంగా కిరణ్ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని మున్నేరు వాగు బ్రిడ్జి వద్ద నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు బిజెపి నాయకులు కార్యకర్తలు విద్యార్థులు సుమారు 600 మంది జాతీయ జెండాలు చేత బూని ప్రదర్శన నిర్వహించి అంబేద్కర్ సెంటర్ వద్ద సామూహిక జాతీయ గీతాలాపన ఆలపించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు పూర్తి చేసుకుని 78వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ మదిలో మెదిలిన ఆలోచనకు అనుగుణంగా భారతీయ జనతా పార్టీ జాతీయ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్వాతంత్రం కోసం పోరాటం చేసి అమరులైన వారిని గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమం నిర్వహించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరిలో జాతీయత భావం పెంపొందుతుందని, ఆగస్టు 15న ప్రతి ఒక్కరు ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశంపై ప్రేమ అభిమానాన్ని చాటి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులైన వివేకవర్ధని, ప్రియదర్శిని యాజమాన్యం వారికి, విద్యార్థులకు సహకరించిన పోలీస్ సిబ్బందికి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మ, మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాసరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల ఐలయ్య, జిల్లా కార్యదర్శి నోముల రమేష్, బైరి నిర్మల, జిల్లా నాయకులు ఆవుల సుబ్బారావు, కొత్తగూడెం టౌన్ అధ్యక్షులు గొడుగు శ్రీధర్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు గాంధీ, పాల్వంచ టౌన్ అధ్యక్షులు రాపాక రమేష్, ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాయికిరణ్, కటికల రంజిత్, గుమలాపురం సత్యనారాయణ, సాంబ తదితరులు పాల్గొన్నారు.










# ప్రతి ఒక్కరికీ ఆర్థిక అక్షరాస్యత అవసరం

- ఉపాధ్యాయులు దేశ భవిష్యత్తుకు మూల స్తంభాలు
- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ డైరెక్టర్ కమల్ ప్రసాద్ పట్నాయక్
- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత



కొత్తగూడెం, ఆగష్టు13(కెరటం ప్రతినిధి)

ప్రతి ఒక్కరికీ ఆర్థిక అక్షరాస్యత అవసరమని, ఉపాధ్యాయులు దేశ భవిష్యత్తుకు మూల స్తంభాలు అనిరిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ డైరెక్టర్ కమల్ ప్రసాద్ పట్నాయక్ అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయ కళాశాల (టిడబ్ల్యూ), భద్రాచలంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ డైరెక్టర్ కమల్ ప్రసాద్ పట్నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉపాధ్యాయులు దేశ భవిష్యత్తుకు మూల స్తంభాలు అన్నారు. ఈ రోజు సమాజంలో ప్రతి ఒక్కరికీ ఆర్థిక అక్షరాస్యత అవసరం అన్నారు. ముఖ్యంగా ఉపాధ్యా యులు ఆర్థిక వ్యహారాల్లో అవగాహన కలిగి ఉంటే, వారు కొన్ని వేల మంది విద్యార్థులను తీర్చిదిద్దుతారు. 2047 సంవత్సరానికి భారత్ వికసిత భారత్‌గా రూపుదిద్దుకోవాలంటే, ప్రతి భారతీయుడు ఆర్థిక క్రమశిక్షణతో మెలగడం ద్వారా, ఆర్థిక స్వాతంత్ర్యం సాధించవలసి ఉంటుందని అన్నారు. రిజర్వ్ బ్యాంక్ అనుమతి పొందిన బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో మాత్రమే ఆర్థిక వ్యవహారాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఆర్థిక అక్షరాస్యతకు సంబంధించిన పుస్తకాలు కళాశాల లైబ్రరీకి బహుకరించారు. అనంతరం రిజర్వ్ బ్యాంక్ 90 వసంతాలు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా, కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. రిజర్వ్ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ జగదీష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యార్థినీ విద్యార్థులకు బ్యాంకులు అందిస్తున్న వివిధ సేవలు, రిజర్వ్ బ్యాంక్ పాత్ర, బంగారు భవష్యత్తుకు ఆర్థిక సూత్రాలు, విద్యారుణాలు, సైబర్ భద్రతకు తీసుకోవలసిన జగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సపల్ డా .వీరా నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ వి.రామిరెడ్డి, రిజర్వ్ బ్యాంక్ మేనేజర్లు పృథ్వి, అలి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.